Regd No. H.ND. 18 విడిప్రతి 60 పైసలు 29-5-1981 శుక్రవారం

• సూటింగులు
• షర్టింగులకు
మాదరన్ స్టోర్స్
ట్రంకురోడ్డు,
నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 22

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కు లిస్టులు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో దయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్ : 649

మంత్రివర్గంలో ముఖ్యమైనశాఖలు కార్పొరేషన్లు అన్నీ తెలంగాణాకే!

★

ఆంధ్ర మంత్రికి జరిగిన అవమానం తెలంగాణా మంత్రికి జరిగితే....?

★

రాయలసీమకైతే సీట్లలేవట- తెలంగాణాకైతే..?

## ఆంధ్ర - తెలంగాణా విభేదాల

# పాముకు పాలు పోస్తున్నారు!

మంత్రివర్గవిస్తరణం అమలు జరగ లేకుంటే, మంత్రులందరికీ అవమానం. సమష్టి నిర్ణయించేది ముగ్గురుమంత్రులు జానారెడ్డి, మదన్ మోహన్, వెంకట్రామి రెడ్డి అమెరికాలోని చికాగో తెలుగువారి సభలకు వెళ్ళాలని, వారిఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని అంజయ్య చెప్పారు. 'వద్దుబాబోయ్ ఎవరిఖర్చు వాళ్ళే ఖర్చు పెట్టుకుందాం, కౌలలంపూర్ అనుభవం జరగరాద"ని వెంకట్రామరెడ్డి మొత్తుకున్నారు. ససేమిరా, వీళ్లకు మనం ఎందుకు ఖర్చులు పెట్టుకోగలం అని మదన్ మోహన్ కన్నెర్రచేశారు. పరిశ్రమలు స్థాపించేవిషయమైనమ్మురమ్మన్నారని జానారెడ్డి అన్నారు. తీరాతర్వాతచూస్తే అందరికి వచ్చిన ఉత్తరంవరకులు ఒకటే. ఏమైతేనేం మూట్లుకట్టించుకుని, దర్శరలా అంటూ బయలుదేరారు. జానారెడ్డి ఒకరోజుముందే ఇంద్రప్రస్థంచేరి, ఉర్దూలో మాట్లాడి తన వరకూ పరిచేసుకున్నారు. (నిన్నమొన్నటి వరకూ ఉర్దూ అకాడమీ అధ్యక్షుడుగా ఆయన వుండేవారు. ఇందుకు ముస్లింలు విమర్శించారు. అది వేరేకథ). అన్నప్రతులు పెట్టిస్తానని బొంబాయిమీదుగా మదన్ మోహన్ చెప్పాడు. ఎటొచ్చీ తాజేందవలె ఢిల్లీచేరుకుని చల్లగా "నీవు పోవడానికి వీల్లేద"నిపించుకొని మునుగేసుకొచ్చింది వెంకట్రామిరెడ్డి మాత్రమే.

ఢిల్లీలోనే యీ విషయం తెలిసిన కేంద్రమంత్రులు శివశంకర్, పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రధానితో మాట్లాడగా మంత్రి విద్యామంత్రి వారించారట. హైదరాబాదు తిరిగివచ్చినతరువాత మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్నప్పుడు వెంకట్రామిరెడ్డి యీ విషయంలో మౌనం వహించారట. తరువాత జరిగిందంతా అంజయ్యకు వివరిస్తే, ఆయన ఆగ్రహించినట్లు నటించి, "నేను యివ్వదే అమ్మతో మాట్లాడతాను నీవుపోవాల్సిందే" అన్నాడట. ముగ్గురిలో యిద్దరినే అమ్మ వెళ్ళమందే ఒకరు తెలంగాణానుంచి, మరొకరు ఆంధ్రనుంచి వెళ్ళాలని ముఖ్యమంత్రి దర్జాగు చెప్పమన్నాడట కాని ఢిల్లీకి జానారెడ్డి మాత్రం తనను, మదన్ మోహన్ ను వెళ్ళమని ముఖ్యమంత్రికో రాని విద్యామంత్రికి చెప్పాడట. ఇది మోసం అని అంజయ్య అన్నారట. అయితే ఎవరిది మోసం? అర్థం చెప్పేది యెవరు?

"నాకు జ్వరం వచ్చిందని" విలేఖరులకు విద్యామంత్రి గారిచ్చిన అర్థం చెప్పారు. అంతకుమించి చెబితే పదవికి ముప్పు అని భయం. "నన్ను కాంట్రాక్ట్ కౌన్సిల్ లో విమర్శించావు. ఇప్పుడేమంటావు? అని బాబా నిండీని అడిగారట. సమయంరానీ చూద్దువుగాని అని విద్యామంత్రి జవాబు.

—కొరవ 9 పేజీలో



ఇందిరా కాంగ్రెస్ కార్యకర్త

## శ్రీ సామంతు సుబ్బారెడ్డి B. A. (Hons)

బుచ్చిరెడ్డిపాళెం పంచాయతిసమితి అధ్యక్షపదవికి మా పక్షంగా పోటీ చేస్తున్నాడు.



ప్రజలందరూ వారికి అఖండ విజయం చేకూర్చటంద్వారా పార్టీకి ప్రధాని ఇందిరాగాంధీకి బలం చేకూర్చవలసిందిగా

విజ్ఞప్తి చేస్తున్నాము.

పోలింగ్ తేది
జూన్
9 తేది
1981

జి. సుందరరామయ్య,
ఎం. ఎల్. ఏ.,

వేమారెడ్డి రామచంద్రా రెడ్డి,
జిల్లా ఇందిరా కాంగ్రెసు అధ్యక్షుడు.

# ప్రకాశంపంతుల్ని మరచిపోకుండా చెయ్యాలి!

ప్రకాశంగారి ... జరుగుతున్నది. శ్రీ అంజిరెడ్డి విద్యాలయ ఉపాధ్యాయులు ఆయన పాండిత్యాన్ని హెచ్చరించి వ్రాసారు. ఆంధ్ర కేసరి గారి స్మృతి చిహ్నంగా ... ప్రజా హృదయానికి సన్నిహితం చేయవలసివుంది.

ఆధ్యాత్మికులైన శ్రీ టి. మార్కండేయులు గారు స్థాపించిన వికాస-అధ్యయన ప్రకాశం సంస్థ (Prakasam Institute of Development Studies) ... వేయబోవు గోష్ఠుల ద్వారా, కార్యక్రమాల ద్వారా ప్రత్యేకం ... ఆంధ్రకేసరి ప్రకాశాన్ని ప్రజలు మరచిపోకుండా చేస్తారని ఆశిస్తున్నాం.

• • •

ప్రకాశం ... ... దేశవిద్యార్థి ... మరో ... Sick man of Europe (యూరప్‌లో జబ్బు చేసి ... ) అనిపించుకున్న ... ..., ... తోబాటి ... మార్చిన ముస్తాఫా కెమల్ పాషా జన్మశతాబ్ది ఇప్పుడు జరుగుతున్నది, (... ప్రజాస్వామిక చరిత్రలో కీ. శే. అయ్యదేవర కాళేశ్వరరావుగారు వ్రాసినారు).

మనం గాంధీజీని మహాత్ముడన్నట్లుగానే కెమల్‌పాషాను Ata Turk (అటా టర్క్) అని టర్కీ ప్రజలు ఆదరించేవారు.

సుల్తాన్ హయాములో ... ... వెనుకబడి వున్నారు. సెక్యులర్‌గా, లౌకిక రాజ్య వ్యవహార-సామాజికపరంగా దృష్ట్యా ప్రతిక్షణం ... తగిన వేగంగా నేర్పుతో నేర్పుకో

### దుండి జగన్నాథం

గలిగిన-లిపిని దేశ ప్రజలకు నేర్పించినారు. బ్లాక్ బోర్డులమీద స్వయంగా లిపిమార్పును వ్రాసి బోధించారు, బోధింపచేశారు.

చెప్పినంతపనీ చేసినారు.

అప్పుడూ ఇస్లామిక్ సీమంలో ... (ఒక రకమైన సంకుచిత ఛాందసవాదం) వ్యాపిస్తున్నది. అత్యాచారులను ఈ వాదపు అనుయాయులు సహించరు. కాని సైన్సు-టెక్నాలజీ సూత్రాలకు అనుగుణంగా ఈవాదం నిల్వలేదు. లేనిపోని చిక్కులు తెచ్చిపెడుతుంది. ఇరాన్‌లో ఈ సంగతి క్రమేపి తెలిసివస్తున్నది.

కెమల్‌పాషా సెక్యులర్ విధానం ప్రపంచవ్యాప్తమైనప్పుడు, ప్రజలందరు సుఖంగా జీవించగలరు.

ఐర్లాండులో, ... ..., ... ఆరబ్బు సంబంధాలలో ఆ దృష్టి లేకనేకదా పరిస్థితి విషమించింది.

గాంధీ, పాషా, లెనిన్ - ఇవి ఇండియా, టర్కీ-రష్యాలలో ఆయా దేశాలకే కాక ప్రపంచానికంతకూ దీపస్తంభాలుగా ప్రకాశించినవి.

ప్రపంచాన్ని ఒక త్రాటిమీద నడిపించగల ఏ తత్వమైనా ఆ మూడు దీపస్తంభాల కాంతిని ప్రసరించేట్లు చేయక తప్పదు. నిగ్రహం-నీతి, మతాన్ని దూరం చేయని సెక్యులర్ విధానం, సంకల్ప శుద్ధితో నడిచే రాజ్యరీతి- ఈ అంశాలు గల పథకంపై రాజ్యాలన్నీ ఐక్యరాజ్య సమితిలో ఒకనాటికి కట్టుబడివుండక తప్పదు.

అదీకే మన ప్రయాణం- కానీ-దారిలో ఎన్నో అడ్డంకులు!

○ ○ ○

మాకు ఇండియా అంటేభయంలేదు- మాకు భారత ప్రజలతో పేచీలేదు- అని పాక్ వారంటున్నా, న్యూక్లియర్ బాంబ్

—కొరవ 16వ పేజీలో

# చింతలదేవి అగ్నిప్రమాదం-
## వంద యిళ్లు దగ్ధం-
## పసిబిడ్డ సజీవదహనం!

ఎండలు మండుతున్నాయి, మండిస్తున్నాయి. ఈవారంలో ఎక్కడ విన్నా అగ్నిప్రమాదపువార్తలే. ఏంజమూరు తాలూకా చింతలదేవిలో 19 వ తేది పెద్ద అగ్నిప్రమాదం. దాదాపు వంద యిళ్లు పరశురామప్రీతి గావడమేకాక, ఒక నాలు గేళ్ళ పసికందు కూడా సజీవదహనమై పోయాడు.

ఉదయం 10-30 గంటలప్పుడు ఎట్లా సంభవించిందో తెలియదుగానీ, నిప్పంటుకొని, అరవై నిముషాలలోనే సర్వం నాశనం చేసింది. మంటలు దావానలం మాదిరి వ్యాపించి, తాటాకు గ్రామాన్నంతట్నీ చుట్టుముట్టాయి. ఊరు మొత్తంమీద పది మిద్దె యిళ్ళు, పది పూరిళ్ళు మాత్రం మిగిలాయి; తక్కిన పూరిళ్లన్నీ పూర్తిగా దగ్గమైపోయాయి. అన్నీ పేద సాదల యిళ్లు. దూదేకులవాళ్ళు, కుమ్మరివాళ్ళు, ఇతర పేదల యిళ్ళు అన్నీ పూర్తిగా కాలి బొగ్గు అయ్యేదాకా అందరూ చూస్తూ వూరుకుండడమేగానీ, ఎవరూ ఏమీ చెయ్యలేకపోయారు. అంత భయంకరంగా విస్తృతంగా మంటలు రేగాయి.

పాపం ఒక నిరుపేదరాలు తన నాలు గేళ్ళ పసిబిడ్డ ఎత్తుకొని ప్రాణరక్షణకు ఒక మిద్దెయింట్లో దూరిందట. ఆమిద్దె యింటిమట్టూ మంటలు పొగలు కమ్ముకొన్నాయట. కాసేపటికి ఆపొగకు పాపం ఆపసికందు ఉక్కిరిబిక్కిరై ప్రాణం వదిలాడు; ఆమె స్పృహ కోల్పోయింది.

వంద యిళ్ళలోనివారు పాత్రలు ... చేతపట్టుకొని కట్టుగుడ్డలతో బయట

### జిల్లావార్తలు

... స్త్రీలు, పసిపిల్లలు హాహాకారాలతో ... హృదయవిదారక దృశ్యంగా ... లాగా కన్పట్టిందట అర్ధగంటలో పచ్చని ఊరు స్మశానవాటికై పోయింది.

నిరాశ్రయులైన అగ్నిబాధితులను పరిసర గ్రామాలవారు ... ఆదుకున్నారు. కొండాపురం సర్పంచ్ శ్రీ పోతినేని ... కొండయ్య వందకేజీల బియ్యం, మిరపకాయలు ఎగ్గిరాల పంచిపెట్టించారట; కందుకూరు తాలూకా మోగిలిచర్ల సర్పంచ్ శ్రీ యాదాల నరసింహం రూ. 500-లు విరాళమిచ్చారట. వింజమూరు నెల్లూరు తదితరులుకూడా సహాయమందజేశారట. రెవిన్యూ అధికారులుకూడా హుటా

—కొరవ 11 వ పేజీలో




శ్రీ సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి

# అభ్యర్ధన

ప్రతిపక్షాల అభ్యర్థిగా
ఇందుకూరుపేట పంచాయితీసమితి అధ్యక్షపదవికి
పోటీచేస్తున్న జనతాఅభ్యర్థి

## శ్రీ సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డికి

మీ హృదయపూర్వక
సహాయ సహకారాలందించి
నారి అఖండ విజయానికి
తోడ్పడవలసిందిగా
ప్రార్థిస్తున్నాను.

పోలింగ్ తేది
జూలై 9
1981

భవదీయుడు
సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,
జనతాపార్టీ నేషనల్ కౌన్సిల్ మెంబర్.



సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

# పంచాయితీ ఎన్నికలు- కొత్తతరం ఆధిపత్యం

రాష్ట్రంలో దాదాపు పదకొండేళ్ల తర్వాత పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఎప్పటికప్పుడు ఏవో ఒంటిసాకులతో, 'కారణ తేరాల' వల్ల వాయిదా పడుతూ, మూడు ప్రభుత్వాలు మారిపోయిన తర్వాత, ఇంతకాలానికి, అంజయ్య ప్రభుత్వమైనా ధైర్యం చేసి పంచాయితీ ఎన్నికలు జరుపుతున్నందుకు అభినందించక తప్పదు.

ఈ ఎన్నికలలో గమనించదగిన ముఖ్యవిశేషం. రాష్ట్రం మొత్తమ్మీద వందలాది పంచాయితీలకు పైగా పోటీ లేకుండా ఎన్నికలు జరగడం. ప్రజాస్వామ్యానికి గుండెకాయ వంటివి ఎన్నికలు. ఎన్నికలన్నతర్వాత పోటీలు తప్పనిసరి. ప్రజాస్వామ్యం పరిపూర్తి చెందుతున్న సమాజంలో ఎన్నికలు ఆరోగ్యకర వాతావరణంలో జరుగుతాయి; పోటీలు క్రీడాస్ఫూర్తితో జరుగుతాయి. కాని మనం, మన ప్రజాస్వామ్యం, మన పంచాయితీ వ్యవస్థ ఆ స్థాయినందుకోడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందో ఊహించడమే కూడా లేము. పంచాయితీ ఎన్నికలవల్లనే గ్రామాలలో కక్షలు, కార్పణ్యాలు, కోపాలు ద్వేషాలు పెచ్చుమీరిపోయి, గ్రామీణ వాతావరణాన్ని కలుషితం చేశాయి. పంచాయితీ ఎన్నికలంటేనే వెనకటికోలాగ కోడిపందేలు గుర్తుకొచ్చేస్థితి ఏర్పడింది.

ఈ వాతావరణంలో ఏకగ్రీవ ఎన్నికలు హర్షించదగినవే. ఆహ్వానించదగినవే. ఐతే యివన్నీ అంతగానే పంతుగకాదు. ఎన్నికలలో వ్యక్తమైన ఈ సుహృద్భావం, సహకారం రేపు పంచాయితీ పాలనలోనూ ప్రతిఫలించాలి; అప్పుడే పంచాయితీలు గ్రామాభ్యుదయానికి రాచబాటలవుతాయి. ఈ ఎన్నికల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. అనేకచోట్ల పోటీలు నివారించడానికి చాలావరకు తోడ్పడింది. ఈ యువకుల ఉత్సాహం కార్యదీక్షగా పరిణతిచెంది గ్రామాభివృద్ధికి దోహదం చేయగల్గాలి.

హరిజన గిరిజనులకు ప్రత్యేకించిన పంచాయితీల్లో అధికభాగం పోటీ లేకుండా జరిగాయి. అదీ సంతోషించదగినవిషయమేకాని, ఇందులో గమనించవలసింది ఈ రిజర్వుడు పంచాయితీలవల్ల 'అగ్రకులాల'వారి నిరుత్సాహం, నిరాసక్తత. తరతరాలుగా గ్రామపెత్తనం తమ హస్తగతం చేసుకొని వున్న వర్గాలకు ఈ మార్పు మింగుడుపడడంలేదు. అస్తమానం హరిజన గిరిజన మంత్రం జపించేవారుసైతం తమ పంచాయితీదాకావచ్చేసరికి రిజర్వేషన్లవల్ల విముఖులౌతున్నారు. అందువల్లనే రిజర్వుడు పంచాయితీల్లో చాలావరకు ఎన్నికలు పోటీలులేకుండా జరిగిపోయాయి.

దీన్ని బలహీన వర్గాలవారు ఒక సవాలుగా స్వీకరించాలి. ఇన్నాళ్ళు ఒకరి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి జీవించిన వర్గాలవి. ప్రభుత్వాలు బలహీన వర్గాల అభ్యున్నతికోసం ఎంతో ఎన్నిపథకాలు అమలుజరిపినా సమాజంలో వారిది పాలితస్థానంగానే వుంది. ఇప్పటి ఎన్నికలద్వారా కొంత ప్రాంతంలోనైనా వారు పాలకులు కాగల్గారు. ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకొని, తమ అభ్యున్నతికే కాక, సమష్టి శ్రేయస్సుకు, సహజీవన వాతావరణానికి పాటుపడవలసిన అవసరంవుంది. తమకై ప్రత్యేకించిన పంచాయితీలను హరిజన గిరిజనులు ఏ విధంగా పాలిస్తారో, ఎట్లా రూపొందిస్తారో అందరూ వేయికళ్ళతో గమనిస్తారు. ముఖ్యంగా గిరిజనులు తమ వ్యక్తిత్వం నిలుపుకొని, గ్రామపెత్తనం చేపట్టవలసిన సమయమిది. హరిజనులలో కల్గినంత సామాజికచైతన్యం గిరిజనులలో ఇంకా కల్గలేదు. అది ఈ పంచాయితీ ఎన్నికలలోకూడా బాగా వెల్లడయింది. గిరిజనులకు ప్రత్యేకించిన పంచాయితీలు అన్నీకాకపోయినా, అధికభాగం గ్రామపెత్తందార్ల 'రబ్బరుస్టాంపులు'గా తయారవుతున్నట్లు ఈ ఎన్నికలలో స్పష్టమయింది. అట్లా మరొకరి ఆజ్ఞమేరకు పంచాయితీపాలన సాగించే దౌర్భాగ్యస్థితికి గిరిజనులు దిగజారకుండా, తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకొడానికి ప్రయత్నిస్తే, వారికి వచ్చిన ఈ అవకాశం సద్వినియోగం అవుతుంది; సమాజంలో తామూ మనుషులుగా గుర్తింపబడేస్థితి ఏర్పడ్తుంది.

గ్రామాధిపత్యంవహించి పాలనా బాధ్యత నిర్వహించడానికి ఒక కొత్త తరం ముందుకువస్తున్నట్లు ఈ ఎన్నికలలో స్పష్టమవుతుంది. ఈ కొత్త తరం పాతతరానికి నమూనాగా తయారుకాకుండా, అభ్యుదయ దారిలో తమపల్లెలను తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తుందని, ఈ ఎన్నికలతో గ్రామీణ వాతావరణంలో ఆరోగ్యకరమైన మార్పులురాగలవని; మనపల్లెలు ఇకనైనా బాగుపడడానికి ఎన్నికలు నాందిపల్కగలవని ఆశిస్తున్నాము.

★

## జనవాణి

# ధాన్యం వ్యాపారంలో రైతుకు అన్యాయం!

నెల్లూరుజిల్లా ధాన్యం వ్యాపారులు రైతులను రకరకాలుగా మోసం చేస్తున్నారు. నా స్వీయానుభవమే చూడండి. నేను నెల్లూరులో ఒక మద్రాసు ధాన్యం వ్యాపారికి ఆరుపుట్ల వడ్లు అమ్మాను. 75 కిలోల బస్తాలలో వాటిని కొలిచారు. 88 బస్తాలు వచ్చాయి. అంటే 61 క్వింటాళ్ళ క్రింద లెక్క. ఎనిమిదిన్నర క్వింటాళ్ళు ఒక పుట్టి కొంటె మొత్తం ఆరుపుట్లు.

అయితే మరుసటిరోజు డబ్బు ఇచ్చే సమయానికి ఒక నెల్లూరు ధాన్యంవ్యాపారి వచ్చి, 75 కిలోలబస్తా అంటే తూముడు పిరసేకొంట్టి, మొత్తం ఐదు పుట్లు 19 తూములేనని, అంతకే డబ్బుచెల్లిస్తామని వారు పెట్టుకున్నారు. నేను గట్టిగా దబాయించడంవల్ల దారికివచ్చారనుకోండి.

ఇదీ సంగతి. తూకం వేసేటప్పుడు ఒకరకంగా, డబ్బుచెల్లించేటప్పుడు ఇంకొకరకంగా వాదించి, నెల్లూరు ధాన్యంవ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారు.

— కొరవ 11 వ పేజీలో



సూళ్ళూరుపేట పంచాయతీ సమితి
ఓటరు మహాశయులకు



# విన్నపము

సూళ్ళూరుపేట పంచాయతీ సమితి అధ్యక్ష పదవికి

# శ్రీ వేనాటి సుబ్బారెడ్డి

పోటీ చేస్తున్నారు. సహృదయులు, నిష్కళంక ప్రజాసేవకులు, ప్రజలకు అందుబాటులో వుండే వ్యక్తి సూళ్ళూరుపేట పంచాయితీ సమితిలోని గ్రామాల అభివృద్ధికి పాటుపడగల మంచివ్యక్తి శ్రీ వేనాటి సుబ్బారెడ్డిగారు. దయచేసి సూళ్ళూరుపేట పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ వేనాటి సుబ్బారెడ్డిగారిని ఎన్నుకొని ఆప్రాంత అభివృద్ధికి దోహదం కలిగించాలని నా విజ్ఞప్తి.

6-6-1981 తేది సాయంత్రం
7 గం॥కు సూళ్ళూరుపేటలో
జరుగు బహిరంగ సభకు
ఓటరు మహాశయులు
విచ్చేయ ప్రార్థన

ఇట్లు
నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి
M. L. A.

## వేలం ప్రకటన

నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకునకు చెందిన స్టాంపెడ్ 20 ట్రిపుల్ వ్యాను ఎ. పి. యూ. 8969 నెం 4—6—1981 వ తేదీ ఉదయం 11 గంటలకు బ్యాంకు ఆవరణమునందు వేలము వేయబడును. కొనదలచినవారు పాటకు ముందుగా ధరావత్తు క్రింద రూ. 8200/- లు బ్యాంకునందు చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. వేలము యొక్క యితర షరతులు బ్యాంకు కార్యదర్శిగారి నుండి తెలుసుకొనవచ్చును బ్యాంకు పనిచేయు వేళలందు పదరు వ్యానును చూచి చేసుకొనవచ్చును.

మ. వెం. కృష్ణారెడ్డి,
కార్యదర్శి



DISCIPLINE! CLEANLINESS! EDUCATION!

Admit your Children 3 to 1 years age group

PRABHAT GROUP OF SCHOOLS
Estd 1970

Head Office
PRABHAT ENGLISH MEDIUM SCHOOL
18/70-1, Barracks - Nellore 1.
Re-Opening on : 5-6-81 Admissions from : 1-6-81

Branches : HARROW ENGLISH MEDIUM SCHOOL
Estd : 1975
Bazaar Street - Gudur - Nellore Dt.
Re-Opening: on 4-6-1981 Admissions: 29-5-81

MOHAN CONVENT
Revenue Colony - Dargamitta - Nellore.
Re Opening on 28-5-81 Admissions from 30-5-81

FOR BABY CLASS TO VIIth CLASS

Y. MOHANA BAI, Director
Y. V. KRISHNA, Principal


# పెండ్లిండ్లు

తార

## విద్యుత్ వివాహం

అందరితో స్నేహంగా, సన్నిహితంగా, కలుపుగోలుగా వుంటూనే వుద్యోగధర్మ నిర్వహణలో నిర్మొగమోటత్వాన్ని కఠినంగా పాటించే అసాధారణ ప్రజ్ఞావంతుడు, విగర్వి నిరాడంబరుడు, ఒకనాడు కందుకూరులో తెంచురామానాయుడుగారితో శాసనసభకు పోటీచేసిన రాజకీయవాది, ఈనాటి నెల్లూరు విద్యుచ్ఛక్తిశాఖ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఆర్. వెంకయ్య నాయుడు తన కుమారునికి, కుమార్తెకు 8 తేది వివాహాలు చేశారు.

అబ్బాయి చంద్రశేఖరరావు; వధువు ఇందుకూరుపేట గ్రాడ్యుయేట్ సర్పంచ్, వృద్ధుడైన శ్రీ తొన్నలగడ్డ మురహరిరావు కుమార్తె, అంటే పితాయితిలో విస్తృతి ఇర్యాపిస్ట్రిబ్యూటర్ కార్పొరేషన్ ఇంజనీరు శ్రీ ప్రసాద్ తమ్ముని కుమార్తె జయశ్రీ.

అమ్మాయి పద్మజ; వరుడు, నరెన వల్లి తాలూకా రెడ్డిగూడెం శ్రీ వి. సుబ్బారావు కుమారుడు సురేంద్రనాథ్.

రెండు పెండ్లిండ్లు శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో అధికార స్నేహ బంధు సమ్మర్దంగా విరాడంబరంగా గంభీరంగా జరిగాయి.

## కరణాల కల్యాణం

కరణాలంటే మామూలు కరణాలు కాదు; పనిలో విలువలో, బెట్టులో అధికార్ల మెప్పులు, రైతులం గౌరవానికి పాత్రులవుతున్నవారు - కోవూరు తాలూకా పార్లపల్లి, దగదర్తి కరణాలు.

తన మంచితనంతో, సహాయక ప్రవృత్తితో, సమదృష్టితో వర్చస్సు సాధ్యాన్ని పొందిన పార్లపల్లి కరణం శ్రీ పార్లపల్లి వెంకటరమణయ్య కుమారుడు, ఎల్. ఐ. సి. ఉద్యోగి దాస్కరరావు ఎం. కాం. కు; దగదర్తి కరణం శ్రీ అములూరు రమణయ్య కుమార్తె శైలజకు 18 తేది అన్నదానసమేతంగా కళ్యాణం జరిగింది. పెళ్ళికూడు రామచంద్రారెడ్డి వంటి పెద్దలు అనేకులు హాజరైనారు.

## గునుపాటి పెండ్లి

కావనమండలి సభ్యుడు; కల్లాకపటం ఎరుగని మిత్రుడు; హితంలో వినోదంలో విజయుశీవరుడైన మిత్రుడు; వనము మీదుతున్న కొద్ది పుణ్యాహం పురకు చేస్తున్న శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి కుమారుడు, ఇంజనీరింగ్ పట్టభద్రుడు, రూపగుణ వినయసంపన్నుడు శ్రీధర్ రెడ్డికి శ్రీ తిక్కవరపు రాజగోపాలరెడ్డి తనయ అంటే రామచంద్రారెడ్డిగారి తాహ త్రి

—కొరవ 14వ పేజీలో



శివారెడ్డి వెంకటసుబ్బారెడ్డి కుమారుడు విజయ మోహనరెడ్డి ఎం. ఏ., పలగాని రామరెడ్డి కుమార్తె సంధ్యారాణి, వీరి వివాహం 10తేది నెల్లూరులో జరిగింది.


స్థాపితం : 1976

**Jyothsna Residential Hostel**

**జ్యోత్స్న రెసిడెన్షియల్ హాస్టల్**

24-1816-30 దర్గామిట్ట - నెల్లూరు-3

(దర్గామిట్ట కొండాయపాలెం గేటుకు పడమర సోషల్ వెల్‌ఫేర్ బాయిస్ హాస్టల్ వెనుక, అకుపచ్చరంగు రెండస్తుల పెద్ద యిల్లు)

సైంట్ జోసఫ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులకు మాత్రమే ప్రవేశం

1. బిడ్డలను పూర్తిగా యింటి వాతావరణంలో పెంచుట.
2. క్రమశిక్షణ, మంచినడవడి, అనుభవజ్ఞులయిన ఉపాధ్యాయులచే ప్రత్యేకమైన కోచింగ్.
3. మంచి స్టాండర్డ్‌తో పరిశుభ్రత.
4. వినోద క్రీడాసౌకర్యములు.
5. ఆరోగ్యకరమైన మాంసాహారము, పాలు, రెండువేళలా వుపాహారములు యింటి వంటతో సమకూర్చబడు.
6. ప్రతిరోజు వేడినీటి స్నానం-వారానికొకసారి తలస్నానం.
7. పిల్లల మనోవికాసం కొరకు TELIVISION
8. ఆధునిక వసతులతో మంచిగాలి, వెలుతురు గల విశాలమైన గదులు ప్రతిగదిలో ఫ్యాను, ట్యూబులైటు.
9. 24 గంటలా పర్యవేక్షణ.
10. మూడు సంవత్సరాలలో మీ బిడ్డలు మచ్చటగా ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడేట్లు చేయడం.
11. ప్రతిసంవత్సరం హిందీ ప్రచారసభ హైదరాబాదు వారి నాగరీభోధ ప్రథమ, మధ్యమ, ఉత్తమ పరీక్షలకు పంపబడును.
12. డాన్సు, సంగీతము నేర్పబడును.

ఇంగ్లీషు వుచ్చారణ వాతావరణం కల్పించుటకుగా ఈ సంవత్సరం నుంచి ఆంగ్లో ఇండియన్ వుపాధ్యాయులను నియమిస్తున్నాము మీరు ఖర్చుచేసే డబ్బుకు ఎన్నోరెట్లు ప్రతిఫలం, క్రమశిక్షణ విద్యాబోధనలో ఎంత ఖచ్చితమో మిగత సమయాలలో అంత చనువు- తల్లిదండ్రుల ప్రేమను మరిపింపజేసే మా హాస్టలు వాతావరణంలో మీ బిడ్డలకు వుజ్జ్వల భవిష్యత్తు లభిస్తుంది.

దర్గామిట్టలోని సైంట్ జోసఫ్స్ హైస్కూలు పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసియున్నాము. కావలసినవారు మమ్ము సంప్రదించండి.



Grams : 'SCIENCETEC' Phone : 47 Kota

## N. B. K. R. INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

VIDYANAGAR-524 413 - Nellore Dt.
[ Andhra Pradesh ]

ADMISSION TO B. TECH COURSES ; 1981-82

Applications are invited for admission into I Year of the 4 Year B. Tech. Degree Course in the following branches :

1. Civil Engineering
2. Mechanical Engineering
3. Electrical and Electronics Engineering
4. Electronics and Communications Engineering

Prescribed Application Forms together with Prospectus can be obtained from the Principal of the Institute on payment of Rs. 15/- by cash or by sending Demand Draft drawn on State Bank of India, Vidyanagar (Vakadu) or Indian Postal Order payable at Vidyanagar Post Office in favour of "N. B. K. R. INSTITUTE OF SCIENCE & TECHNOLOGY, VIDYANAGAR" together with a self addressed envelope (25 cm x 10 cms) affixed with postal stamps worth 65 paise.

Candidates who have passed or who have appeared in April-May, 1981 for the 2-Year Intermediate Examination conducted by the Board of Intermediate Education, Andhra Pradesh, with Mathematics, Physics & Chemistry as optional subjects or any other examination recognized as equivalent thereto are eligible to apply.

The last date for the receipt of filled in applications is 13th July, 1981 Candidates can register their applications from 1-6-1981.

The Institute is affiliated to Sri Venkateswara University, Tirupati. Hostel facilities are available on the Campus.

Vidyanagar, 23rd May, 1981. —PRINCIPAL.

# 148 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు!

సమితి ఎన్నికల సందర్భం అరంభ మైంది. పుష్కరాలమాదిరి పన్నెండేళ్ళ తర్వాత వచ్చిన ఎన్నికలు కదా. అందువల్ల జిల్లాలో ఈసారి మరీ కోలాహలంగా వుంది. అందులోనూ ప్రత్యక్ష ఎన్నికలనే సరికి మరింత వేడి పుట్టింది. ఈ వాతావరణం చూస్తుంటే ప్రతిచోటా ఒక రణరంగమవుతుందేమోననిపిస్తూంది. కొత్త కొత్త ముఖాలు తెంపిరి కొస్తున్నాయి; వాటితోపాటు పాతముఖాలుకూడా తమ స్థానం నిలుపుకోడానికి తంటాలు పడుతున్నాయి. కొత్తవర్గాలు, కొత్త కలయికలు తయారవుతున్నాయి.

సమితులు, బలాబలాలు, కలయికలు, విరోధాలు వగైరా రాజకీయముచ్చట్లను అవతలపెట్టి, జిల్లాలోని సరిహేను సమితులకు చేసిన నామినేషన్లు ఆ వివరాలను మాత్రం యిక్కడ యిస్తాము. నామినేషన్ల ఘట్టం మొన్న 28 తేదీన ముగిసింది. జిల్లాలో మొత్తమ్మీద 148 మంది నామినేషన్లు వేశారు. వీరిలో ఎన్నిపోటాలున్నది 30 తేదీ సాయంత్రం. ఐతే వాతావరణంచూస్తుంటే చాలానామినేషన్లు సరదాగానో, మరిఏదేని ఉద్దేశ్యంతోనో వేసినట్టు కనబడుతూంది. ఏదైనా అవసరం పాతకాలం తర్వాత రంగంలో ఎక్కువ మంది అభ్యర్థులు వుండకపోవచ్చు. పైగా ఏసమితిలోనూ ముఖాముఖీ పోటీలు, లేక పోతే ముక్కోణపు పోటీలు తప్ప, అంతకుమించి అభ్యర్థులుండరనే అనిపిస్తూంది. ఒకవేళ వున్నా అవి నామకార్థపు పోటీలుగానే వుంటాయి.

## సమితి ఎన్నికలు

ఇక సమితుల వారీగా నామినేషన్ల వివరాలు చూడండి.

### బుచ్చి

మేనకూరు బాలకృష్ణారెడ్డి, మేనకూరు శ్రీనివాసుల రెడ్డి, దొడ్ల రంగారెడ్డి బైనా పీరయ్య, ఇప్పగుంట సుందరరామిరెడ్డి, మోపూరు సుందరయ్య, కోడూరు పిచ్చయ్య, రామిరెడ్డి శంకరరెడ్డి, పఠాన్ జాకిర్, ఈదూరు జర్నియా, ఈదూరు సుధాకర్, బేబూరు రాధాకృష్ణారెడ్డి, మేడా సీతారామరెడ్డి, మేడా రాఘవరెడ్డి, అల్లంపాటి రామరెడ్డి ఏటుకూరు వెంకటరమణారెడ్డి సామంతు సుబ్బారెడ్డి, రేబాల శివరామరెడ్డి, పులగం దశరథరామరెడ్డి చెన్నపల్లి గోపాలరెడ్డి, కంఠం దశరథరామరెడ్డి, బొక్కా వెంకయ్య.

### కోవూరు

తలపల శ్రీనివాసులు, వేలగిరి రమణయ్య, ఏకొల్లు వెంకటరత్నం, రాచగిరి శ్రీనివాసులు, తుపాకుల మునుస్వామి, ఎల్లశిరి మోహనరావు, కామంచి వెంకయ్య, యాకసిరి శంకరయ్య, పి. రమణయ్య.

### గూడూరు

ఎల్లశిరి శ్రీనివాసులు రెడ్డి, దేవూరు రమణారెడ్డి, సోమరాజుపల్లి రామచంద్రరావు వెందోటి చిన్నయ్య, చదలవాడ వెంకటేశ్వర్లు.

### కోట

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎద్దల వేణుగోపాలరెడ్డి, వేమారెడ్డి వెంకటకృష్ణారెడ్డి వేమారెడ్డి సుందరరామరెడ్డి, కాటంరెడ్డి రాజారాంరెడ్డి.

### ఆత్మకూరు

గంధవరపు తిరుపతినాయుడు, సి. వి. కృపారెడ్డి, పి. రాధాకృష్ణారెడ్డి, వచ్చ

—కొరవ 8 పేజీలో

## పంచాయితీ ఎన్నికలు- కొన్ని విశేషాలు

**తాతా మనవడు**

పంచాయితీ ఎన్నికలనే స్వయంవరంలో సర్పంచ్ పదవీ లలామను చేపట్టడానికి తాతామనవడు పీరానేనా అన్నట్టు పోటీకి తలపడుతున్నారు. వింజమూరులో జరుగుతూంది వింత పోటీ తాత- గణపం కృష్ణారెడ్డి; మనవడు- గణపం చెల్లారెడ్డి.

తాత ఓడితే మనవడి చేతిలోనే; మనవడు ఓడితే తాతా చేతిలోనే! ఎవరైనా ఫర్వాలేదు.

**మునసబు భార్య- కరణం భార్య**

వి. జమూరు సమితికి చెందిన గానుగపెంట పంచాయితీలో ఒక వార్డుకు మునసబు భార్య, కరణం భార్య పోటీకి దిగారు. పోటీ అంటే అదీ పోటీ.

**అజేయురాలు!**

చింతలదేవిలో శ్రీమతి ఘటమనేని చిన్నమ్మ పంచాయితీ రాజ్యం ఏర్పడిన నాటినుంచి సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికవుతూంది. 1970లో మాత్రం ఆమెకు పోటీ వుండిందికానీ, ప్రత్యర్థి డిపాజిట్ కోల్పోయారు.

ఈసారికూడా ఆమెకు పోటీ లేదు: ఏకగ్రీవంగా ఎన్నికై అజేయురాలనిపించుకున్నది. శెబాష్!

**పంచాయతీ పదివేలు!**

ఆత్మకూరు సమితి వారిలో హైస్కూలు స్థాపనకు శ్రీ గడ్డి లక్ష్మయ్యనాయుడు పదివేల రూపాయలు విరాళమిచ్చారట. అందుగాను అతన్ని సర్పంచ్‌గా పోటీ లేకుండా ఎన్నుకోవడమే కాక, పంచాయితీ సభ్యుల్నికూడా ఆయన చెప్పినవార్నే ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారట. బాగుందికదూ!


PHONE : 2199

DR. SARVEPALLI RADHAKRISHNAN

**College Commerce**

KARNALA ST., [opp. to Town Hall] NELLORE-1

Starting Intensive Coaching by experts to

BANK CLERKS EXAM.

Brush up course for S. V. University M. Com., [Previous] from 10-6-1981. Apply immediately.

- DIRECTOR OF STUDIES.



## ఆ చిరునవ్వు వెనక రహస్యం?

మంచి అలవాట్లు మరి! మహికో పరిశోధనలో పెంపొందించబడిన సంకర విత్తనాలే కావాలని కోరుకోవడంలాంటి అలవాట్లు, మహికో సంకర విత్తనాలతో పొలంనిండా పంటలు, జేబునిండా లాభాలు—నోటినిండా చిరునవ్వులు. మంచిలో మంచివి కొనండి—మహికో విత్తనాలు కొనండి.



ఉత్తమ విత్తనములు mahyco విత్తనములు

తొందరగా పంటకు వచ్చే, ఎక్కువ పంటనిచ్చే, బూజు పట్టడం ఎదుర్కొనే mahyco ఎమ్ బి ఎచ్-110 సంకర సజ్జలు

విప్లవాత్మకమైన ప్రత్తి పంటకోసం mahyco ఎమ్ సి ఎచ్-1 ఎమ్ సి ఎచ్-11 సంకర ప్రత్తి

కేవలం 110 రోజుల్లో వచ్చే మంచి మొక్కజొన్న పంటకోసం mahyco ఎమ్ ఎమ్ ఎచ్-1 సంకర మొక్కజొన్నలు

బ్రహ్మాండమైన జొన్న పంటకోసం mahyco ఎమ్ ఎస్ ఎచ్-33 ఎమ్ ఎస్ ఎచ్-37 సంకర జొన్నలు.



మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కం. లిమిటెడ్
పోస్టు బాక్సు నం. 27,
సర్దార్ పటేల్ మార్గ్, జాలనా-431 203

TOM & BAY-MH-TEL



## సమితి ఎన్నికల విజయం

పంచాయతీ సమితి ఎన్నికలలో విజయం సాధించాలంటే- ప్రచారం ఎంతో అవసరం! అందుకు అవసరమైన అన్నిరకముల సింబల్సు (గుర్తులు) మావద్ద వివిధ సైజులలో సిద్ధముగా వున్నవి.

కరపత్రములు		బ్యాలెట్ నమూనాలు
డోర్ పోస్టర్లు		వాల్ పోస్టర్లు

యింకా వివిధ ప్రింటింగు పనులకు (ప్రచార సాధనాలకు) మాతో సంప్రదించండి.

**అరుణా ప్రింటర్సు**

'జానకిరామ నివాస్'
(ఆంజనేయస్వామి దేవస్థానం ప్రక్కన)
రాయాజివీధి, నెల్లూరు-1.



శ్రీమతి ఇందిరాగాంధి



ఎలసిరి మోహన్‌రావు



పెళ్ళకూరు రామచంద్రారెడ్డి

కోవూరు పంచాయితిసమితి అధ్యక్ష పదవికి
గిరిజనుడు, యువకుడు, ఉత్సాహవంతుడు

# ఎలసిరి మోహన్‌రావు

పోటీ చేస్తున్నాడు.

మన సమితి పురోభివృద్ధికి, హరిజన గిరిజన వెనుకబడినవర్గాలవారి
అభ్యున్నతికి పాటుబడగలవాడు. వారికి మన విలువైన
ఓటునిచ్చి గెలిపించవలసిందిగా ప్రార్థన

-పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, కోడూరు శ్రీరంగారెడ్డి.



యువకుడు, విద్యా వినయ సంపన్నుడు, పరిపాలనా దక్షుడు, కల్లాకపటం తెలియని
ప్రజా సేవకుడు. ఉత్సాహవంతుడు, నిరాడంబరుడు, పేదలపాలిటి పెన్నిధి

ఇందిరా కాంగ్రెసు కార్యకర్త

# శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు

పొదలకూరు పంచాయితీ సమితి అధ్యక్షతకు
మా పక్షంగా పోటీచేస్తున్నాడు

ప్రజలందరూ వారికి అఖండ విజయం చేకూర్చడంద్వారా, పార్టీకి, ప్రధాని ఇందిరా
గాంధీకి బలం చేకూర్చవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము

పోలింగ్ తేది
జూన్ 9
1981

ఎన్. వెంకటరత్నంనాయుడు ఎం. ఎల్. ఏ.

డా॥ బి. సుందరరామరెడ్డి ఎం. ఎల్. ఏ.

ఇందిరా కాంగ్రెసు శాసన సభ్యులు

# జనార్దనరెడ్డికి వ్యతిరేకంగా అన్నివర్గాలూ చేతులు కలిపాయి!

సమితి ఎన్నికలకు సంబంధించి విచిత్రమైన, ఊహాతీతమైన పరిణామం ఒకటి సంభవించింది. జిల్లాలో రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డికి వ్యతిరేకంగా పార్టీలు, వర్గాలు, వ్యక్తిగత ద్వేషాలు అన్నిటినీ అధిగమించి అందరూ చేతులు కలుపుతున్నారు; సమైక్య పోరాటానికి సిద్ధమవుతున్నారు. గత మూడేళ్ళ జనార్దనరెడ్డి అధికారంలో అణిగివున్న అసంతృప్తి గురియైనవారు అవకాశంకోసం ఎదురు చూస్తుండినారా అనిపిస్తుంది.

నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి వ్యతిరేకత అగస్త్యదీక్షమే; ఉత్తర దక్షిణ ధ్రువాలైనా ఒకనాడు ఒకచోటకు చేరవచ్చునేమో కాని, శ్రీనివాసులరెడ్డి జనార్దనరెడ్డి కలుసుకోవడం, వాళ్ళిద్దరిమధ్య సద్భావం అసాధ్యమనే నిశ్చయంకూడా కొన్ని సత్యమే. రాజకీయ అజ్ఞాతంలో వుండిన ఆనంవాళ్ళను, అధికారవస్థనుండి ఇందిరా కాంగ్రెస్‌లో ప్రవేశించిన ఆనంవాళ్ళను జనార్దనరెడ్డిని సవాల్ చేయడానికి, రాజకీయ పునరావాసానికి లభించిన తొట్టతొలి అవకాశంగా పాతరోకలను ప్రక్కకునెట్టి, కొత్తమనస్తత్వంగా, సరికొత్త మార్గంలో, సరుదాలుపరసతంతో రంగంలో ప్రవేశించారు; జనార్దనరెడ్డి అభ్యర్థులను ఓడించడానికి, బహుముఖ పోటీలను నివారించడానికి, తమ పదవిని, అభిమానాన్ని, వ్యక్తిత్వాన్ని త్యాగం చేసి అయినా, ఎవరి అభ్యర్థిని, ఏ అభ్యర్థిని అయినా బలపరచడానికి సిద్ధపడినారు ఈ కొత్తకోడలతో వారు నల్లపరెడ్డివారితో, వెంకయ్యనాయుడుతో, మేనకూరువారితో చేతులు కలుపుతున్నారు.

ఈ కొత్తపరిణామంలో విశేషం, ఇటీవల జనార్దనరెడ్డితో అతిసన్నిహితంగా, కవీనం దూరంకాని సంబంధాన్ని నెరపుతుండిన ఆనం సంజీవరెడ్డికూడా జనార్దనరెడ్డి వ్యతిరేకోద్యమంలో చురుకుగా భాగస్వాములుకావడం ఇంకా మరీమరీ విశేషం. జనార్దనరెడ్డి మిత్రులుగా వుండిన గునుపాటి రామచంద్రారెడ్డి, ఆనంవాళ్ళ దగ్గర

....సమితి ఎలక్షన్ ముచ్చట్లు....

కావడం. ఈ మార్పులంతా మనసులో వచ్చినవికావు. ఒకరొకరిమధ్య స్నేహ సుహృద్భావ సంబంధాలు ఏర్పడికాదు; పరస్పర ప్రేమ విశ్వాసాలు అంకురించి కాదు; అవసరంకొద్దీ, ఆత్మరక్షణావసరం కొద్దీ. ఎవరి కారణాలతో వారు, సమష్టి కారణంతో అందరూ ఏకమవుతున్నారు. పరస్పర విరుద్ధ శక్తుల, వ్యక్తుల ఈ కలయిక శాశ్వతమని ఎవ్వరూ పొరపడటం లేదు; సమితి ఎన్నికలవరకు ఇది సత్యమని చెప్పక తప్పదు.

జనార్దనరెడ్డిమీద కొందరికి ద్వేషం వుంది; కొందరికి అసూయవుంది; కొందరికి వ్యతిరేకత వుంది. ఇవన్నీ ఆయన మంత్రి అయిన తర్వాత ఏర్పడినవికావు; అంతకుముందునుంచీ వున్నాయి. ధారాళాస్వరాగా రాజకీయాలలో ఆయన ప్రాభవం, పలుకుబడి ఆకాశానికి ఎగియడం ఈ అసూయకు కారణంకావచ్చు. మంత్రి అయిన తర్వాత ఆయన పీటని తగ్గించుకొని వుండవచ్చు, అందరినీ దగ్గరకు చేర్చుకొని వుండవచ్చు; గుణపక్షపాతంలో వ్యవహరించివుండవచ్చు, మంచిచెడు విచక్షణను పాటించివుండవచ్చు; అందరి మన్నిక్షి అనిపించుకొనివుండవచ్చు. మంత్రి అయిన మొదటి సంవత్సరం బ్రహ్మాండమనిపించారు. ఏ. సి. వలె సామాన్య ప్రకారంజరుగుకాగలదనే ఆశలు కల్పించారు. ఆ తర్వాతనే ఆయనలో మార్పు, ఆమార్పే ఈనాడు జిల్లాలోని పరస్పర విరుద్ధశక్తుల ఏకీకరణకు కారణమైంది. ఆయన ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా అది నిజం.

సమితులకు సంబంధించికూడా ఆయన పొరపాటుచేశారు; పెద్దపొరపాటుచేశారు. పార్టీటిక్కెటు వుంటుందనే అభిప్రాయంతో తన అభ్యర్థులకు పేర్లుపెట్టారు; అప్పుడే కొందరికి ప్రారంభమైంది ఆయనపట్ల విముఖత, ఆయనమీద వ్యతిరేకత. పార్టీ టిక్కెటుపద్ధతి వుండివుంటే, చెన్నారెడ్డి ముఖ్యమంత్రిత్వంలో వుండిన అధికారం కొనసాగివుంటే, ఆయన మాట వేద వాక్కుగా చెలామణీ అయివుండేది; పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగానిలవడానికి ఎవ్వరూ సాహసించేవారుకాదు. కాని కాలం గడచింది, పరిస్థితి మారింది; అంతా తారుమారైంది. మారిన పరిస్థితులకనుగుణంగా ఆయన మారలేకపోయారు; ఆ అవకాశాన్ని ఆయన వ్యతిరేకులు పూర్తిగా వుపయోగించుకున్నారు. తన ప్రతిపక్షాలు వేసిన ఎత్తుగడలను ఆయన వేయలేకపోయారు. కొత్తగా దిగినందున వారికుండిన అవకాశాలు ఈయనకు లేకుండా పోయాయి. జనార్దనరెడ్డికుండిన సందిగ్ధస్థితి, వీరికి లేకుండాపోయింది. అందువల్లనే సమితి ఎన్నికలలో జనార్దనరెడ్డి ఇరుకునపడిపోయారు, అభ్యర్థుల నిర్ణయంలో విఫలమయ్యారు

—కొరవ 8వ పేజీలో

## అమ్మ బొమ్మ అయ్య బొమ్మ

పంచాయితీ ఎన్నికలకు అమ్మ చెయ్యి అందకపోయినా, అమ్మ బొమ్మ వేసుకొని ప్రచారం చేసుకోవడం మాత్రం సజావుగా జరిగిపోతూంది. సమితి అభ్యర్థులలో కొందరు అమ్మ బొమ్మ చూపి, అయ్యలారా ఓట్లివ్వండి. అని దణ్ణాలు పెడుతున్నారు. మరి కొందరు 'అయ్య' బొమ్మతో దర్శనమిచ్చి అమ్మలారా! ఓట్లివ్వండి అంటూ ప్రాధేయపడుతున్నారు.

'అయ్య' అంటే ఎవరో అర్థమైందా?- శ్రీనివాసులు రెడ్డి!


## వేలం ప్రకటన

నెల్లూరు టవును మూలపేటలో వెంచేసియుండు శ్రీ మూలస్థానేశ్వర స్వామివారికి హక్కుభుక్తములో యుండు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఇందుకూరుపేట తాలూకా కొండాయపాళెం గ్రామం ఏరియాలో యుండు ఎ. 18.26 సెంట్ల మాగాణి భూమిని సదరు భూమి దగ్గర తే 12-8-81 ది ఉదయం 8 గంటల నుండి మొత్తముగాని లేక విభజించిగాని నెల్లూరు ఎండోమెంట్సు డిపార్టుమెంటు అసిస్టెంటు కమీషనరు వారి సమక్షమున బహిరంగ వేలంలో విక్రయించబడును. వేలంకు ముందు ధరావత్తు రూ. 5000/- చెల్లించవలెను. పాట తెగిన వెంటనే హెచ్చుపాట మొత్తములో 3వ వంతు పైకం చెల్లించవలెను. యితర విషయములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట తాలూకా కొండాయపాళెం గ్రామం సర్వే నెం. 88 2.11 స. నెం. 89 5.08 స. నెం. 90 7.09 స. నెం. 91 3.98 క్లు ఎ. 18.26 సెంట్లు మాగాణి భూమి

ఎ. ఎల్. నరశింహయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



సాయినాథన్ & కంపెనీ
ట్రంకురోడ్ - నెల్లూరు
వారిని నెల్లూరు జిల్లాకు ఏకైక స్టాకిస్టులుగా నియమించినామని
తెలుపుటకు సంతసిస్తున్నాము
కెల్వినేటర్
రెఫ్రిజిరేటర్ మ్యానుఫాక్చరర్స్
కెల్వినో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
INTRODUCING
for the first time India
TROPICANA
India's most EXPORTED Refrigerator



త్వరపడండి! సీట్లు పరిమితం !!
పిల్లలకు స్కూలు జైలు కాకూడదు
నాలుగేళ్ళలోనే నెల్లూరీయులను ఆకట్టుకొన్న
విద్యా నికేతన్
ఇంగ్లీషుమీడియంస్కూలు (Recognised by the A P Govt)
ఎ. కె. నగర్, నెల్లూరు-4. ఫోన్: 2834.
తల్లిదండ్రుల నమ్మకము చూరగొన్న క్రమశిక్షణ హాస్టల్ వసతి ప్రత్యేకతలు
— వివరాలకు —
కె. హరినారాయణరెడ్డి, కరెస్పాండెంట్
కావాలి .. అనుభవజ్ఞులైన, క్వాలిఫైడ్ టీచర్లు కావాలి.
అప్లికేషను ఆఖరుతేది 31—6—1981



రాపూరు పంచాయతీసమితి

ఓటరు మహాశయులకు

# విజ్ఞప్తి

4-6-1981 తేది
సా॥ 7 గంటలకు
రాపూరులో జరుగు
బహిరంగసభకు
ఓటరు మహాశయులు
విచ్చేయ ప్రార్థన.

రాపూరు పంచాయితీసమితి అధ్యక్షపదవికి

## శ్రీ రావుల అంకయ్యగౌడ్‌గారు

పోటీ చేస్తున్నారు.

వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తి. కష్టపడి పనిచేసి రాపూరు సమితిలోని గ్రామాలను అభివృద్ధి చేయగలడు.
దయచేసి రాపూరు సమితి అధ్యక్షపదవికి శ్రీ రావుల అంకయ్యగౌడ్‌గారిని ఎన్నుకొనవలసినదిగా

ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

పోలింగ్ తేది
జూన్ 9
1981

ఇట్లు,
శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి
M. L. A.

---

శ్రీమ యెరుగని ప్రజాసేవకుడూ ఇందిరాకాంగ్రెస్ శాసనసభ్యులూ
ఆర్. టి. సి. ఛైర్మన్ అయిన శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు బలపరుస్తున్న
నిరాడంబరజీవి, సహృదయుడూ, యువకుడూ ఉత్సాహవంతుడు అయిన

## శ్రీ యెల్లసిరి శ్రీనివాసులురెడ్డి

గూడూరు పంచాయితీ సమితి అధ్యక్షులుగా
పోటీ చేయుచున్నారు.

మల్లాం ఫిర్కా గూడూరు ఫిర్కాలోని ప్రజలు తమ అమూల్యమైన ఓటును
శ్రీ యెల్లసిరి శ్రీనివాసులురెడ్డిగారికి వేసి గెలిపించవలసిందిగా ప్రార్థన.

మచ్చలేని రాజకీయ నాయకుడూ ఆర్. టి. సి. ఛైర్మన్ ఇందిరాకాంగ్రెస్
శాసనసభ్యులూ అయిన శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి బలపరుస్తున్న
వినయశీలి, సహృదయుడూ మాటతప్పని నిజాయితీపరుడూ అయిన

## శ్రీ రావుల అంకయ్యగౌడ్

రాపూరు పంచాయితీ సమితి అధ్యక్షులుగా
పోటీ చేయుచున్నారు.

రాపూరు పంచాయితీ సమితి ఓటరు మహాశయులు తమ అమూల్యమైన ఓటును
రావుల అంకయ్యగౌడ్ గారికి వేసి గెలిపించవలసిందిగా ప్రార్థన.

ఎన్నికల తేది 9-6-1981

ఇట్లు,
షేక్ గౌస్‌భాష (మాజీ మున్సిపల్ కౌన్సిలర్)
అధ్యక్షులు : గూడూరు తాలూకా చేనేత కార్మిక సంఘం, గూడూరు
టి. ప్రభాకరరావు
ప్రధాన కార్యదర్శి : శ్రీ కాళిదాస కళానికేతన్ గూడూరు



చురుకైన, కరుకైన యువకుడు, స్నేహశీలి, పాలనాదక్షుడు,
సమర్థుడు, సజ్జనుడు పేదలపాలిటి కల్పవృక్షము

ఇందిరా కాంగ్రెసు కార్యకర్త

# పి. రాజశేఖరరెడ్డి



రాపూరు పంచాయితీ సమితి
అధ్యక్షతకు
మా పక్షంగా పోటీచేస్తున్నాడు

ప్రజలందరూ వారికి అఖండ విజయం చేకూర్చడంద్వారా, పార్టీకి, ప్రధాని ఇందిరా
గాంధీకి బలం చేకూర్చవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము

పోలింగ్ తేది
జూన్ 9
1981

ఎల్. వెంకటరత్నంనాయుడు ఎం. ఎల్. ఏ.
డా॥ బి. సుందరరామరెడ్డి ఎం. ఎల్. ఏ.
ఇందిరా కాంగ్రెసు శాసన సభ్యులు

---



నిష్కలంక ప్రజాసేవకుడు
నిరుపమాన పరిపాలనాదక్షుడు
నిస్వార్థ సేవాజీవి
విద్యాధికుడు, వినయ సంపన్నుడు
ఇందిరా కాంగ్రెస్ కార్యకర్త



# ఎం. వి. నారాయణరెడ్డి బి. ఏ.

ఉదయగిరి పంచాయతి సమితి అధ్యక్షపదవికి పోటీచేస్తున్నాడు.

వారి విజయం ఇందిరా కాంగ్రెస్ పార్టీ విజయం; పేదవారి విజయం.
ఓటర్లందరూ ఆయన అఖండ విజయానికి కృషి చేయాలని

## విజ్ఞప్తి చేస్తున్నాము

పోలింగ్ తేది
జూన్ 9
1981

మాదాల తిమ్మయ్య, కోనంకి శివరామయ్య,
గాజులపల్లి చినవెంకటసుబ్బారెడ్డి, తల్లపనేని ఆదెయ్య.

# పావుకు పాలు [మొదటి పేజీ తరువాయి]

ఈ సంఘటన కేవలం నామమాత్రమే. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి వ్యవహారం వెనుక ఉన్నది కేవలం స్వార్థపర ఆంధ్ర తెలంగాణ ప్రస్తావన వస్తున్నది. ఆంధ్ర నేత అయినందువల్ల కూడా శరవేగంగా జరిగిపోయింది. రాజధానిపట్టి తనవారినే రంగారెడ్డి జిల్లాను ఏర్పరచి మాజీముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఆంధ్రులకు ఉద్యోగాలురాకుండా చేశారు. ఈ చెన్నారెడ్డి అంజయ్య అనుచరులు నేడు కూడా సాగుతున్నారు. ఆంధ్ర - తెలంగాణ విభాగాలు రావలసిన ముఖ్యమంత్రి అందుకు పాలు పోయడం విచారకరం.

అంజయ్య మంత్రిమండలిలో ప్రధాన శాఖలు ఒక్కసారి చూడండి: అన్నీ తెలంగాణాకే వున్నవి. గిరిజన శాఖ. ప్రధాన శాఖ కె. కె. గిరిజనాభివృద్ధి శాఖ, దానికి పరిశ్రమల శాఖ రెడ్డికి ఉన్నాయి. ఆరోగ్యం వైద్య శాఖ చందా మోహన్, వాణిజ్య విద్య శాఖ మాణిక్యరావు. పౌరసరఫరాల కార్మిక శాఖ వెంకటస్వామి, అర్బన్ డెవలప్‌మెంటు ముఖ్యమైన నీటిపారుదలం సుధాకరరావుకు ఉన్నది. హోం శాఖ శంకర్రెడ్డి, దేవాదాయ శాఖ వనజాక్షి వచ్చింది, మాణిక్‌రావు: ఎక్సైజ్ జగన్నాధరావు నిర్వహిస్తున్నారు. చిన్నతరహా పరిశ్రమ బాలాగౌడ్, ఎగుమతులు పోషించు పురపాలక సంఘాలు పరోపకారం షబ్బీర్ రెడ్డి. ఉద్యోగావకాశాలు పి. జనార్దనరెడ్డి గిరిజన సంక్షేమం రవీంద్రనాయక్, టూరిజం రాజ నరసింహ, పాడిపరిశ్రమ రాందేవ్.

ఇక ఆంధ్రకు మిగిలిందేమిటి అంటే అన్నీ అలాగాలే. లోగడ చేసుకున్న ఒప్పందాలు, సూత్రాలు అన్నీ పోయాయి. ఉపముఖ్యమంత్రికి ఎవ్వరో పూర్తి చుట్టారు.

రోడ్డు కార్పొరేషన్లు చూడండి: అటవీ అభివృద్ధి గోవర్ధనరెడ్డి. పాడిపరిశ్రమ పురుషోత్తమరెడ్డి గనుల అభివృద్ధి ముత్యంరెడ్డి. చిన్న పరిశ్రమాభివృద్ధి నరసింహారెడ్డి. తోళ్ళ పరిశ్రమ నారాయణ తోళ్ళపరిశ్రమ వెంకటరెడ్డి యానిదభాగమున్నది. అంతా గొంగళిలో తింటున్నట్లున్నది.

ప్రాంతీయభేదాలు అనవసరం. కానీ, రాయలసీమకు నీరుకావలసివస్తే ఎక్కడుంది? అని సుధాకరరావు అంటారు. తెలంగాణాకు అన్యాయం కారాదు అట్లాగే కొంతవుతో రాయలసీమ అనుమతిస్తూంటే మంత్రులు ఏం చూడక చేసుకుంటూనే వున్నారు. మరి సమైక్యత ఎలావస్తుంది?

ఏమైనా పరిపాలన ఆరోగ్యకరంగా సాగడంలేదు. పూనుదలా గట్టిపడలేదు. అందుకు ప్రయత్నంకూడా లేదు.

వెంకట్రామరెడ్డికి జరిగిన అవమానం తెలంగాణాలో మంత్రికి జరిగితే పరిస్థితి ఇలాగేవుండేదా? కేవలం ఢిల్లీలో ఉర్దూ, హిందీ మాట్లాడగలిగినవారికే పదవులు అప్పజెప్పాలా? ఇవన్నీ ఆలోచించాలి.

సంకుచిత మనస్తత్వంగలవారు ప్రత్యేకరాష్ట్రంకోసం పోరాడి వేరేపార్టీ పెట్టి ఇందిరాగాంధీని తిట్టినవారు అంత తొందరగా మారతారనుకోవడం పొరపాటు. ★

---

ఇందిరా కాంగ్రెస్ కార్యకర్త

## శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు

పొదలకూరు పంచాయితీ సమితి అధ్యక్ష పదవికి పోటీచేస్తున్నారు సమితి ఓటర్లందరూ తమ ఓటువేసి వారికి ఘన విజయాన్ని చేకూర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

డేగా సుందరరామరెడ్డి
డేగా రామగోపాలరెడ్డి
డేగా నారసింహారెడ్డి

---




---

## నామినేషన్లు

(6వ పేజీ తరువాయి)

గుంట మల్లికార్జునం. శ్రీకంఠ పరమేశ్వర రావు, ముంగమూరు సుధాకరరెడ్డి, రామినేని లక్ష్మయ్య, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, బెజవాడ శివయ్య, తొన్నంగడ్డ శివయ్య.

### ఇందుకూరుపేట

ఆనం భక్తవత్సలరెడ్డి, కొండ్లపూడి మల్లారెడ్డి జక్కా కోదండరామరెడ్డి. సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి, మ పుష్కరు సుధాకరరెడ్డి

### నాయుడుపేట

సి. సి. ఆర్. గోపాలరెడ్డి, బత్తిన మునుస్వామిశెట్టి, మల్లెమాల వెంకట రాఘవరెడ్డి, ఇలా పవన్ నాయుడు, కొండా వెంకటసుబ్బారెడ్డి, రంగినేని కృష్ణయ్య, దారా ప్రభాకరరావు, తమ్మిరెడ్డి రామసుబ్బారెడ్డి

### కావలి

కలికి యానాదిరెడ్డి, ఇందుపూరు దశరథ రామరెడ్డి, సూరి రాజగోపాలరెడ్డి, కర్తరి రామచంద్రారెడ్డి, కోడూరు శెట్టి, వేమిరెడ్డి అయ్యపరెడ్డి, నాయుడు వెంకయ్య

### వెంకటగిరి

ఓరేపల్లి వెంకటసుబ్బయ్య చిట్టేటి వెంకటయ్య కలపాలిశంకరయ్య, అల్లం ఈశ్వరయ్య, జె. మదన్‌మోహన్.

### ఉదయగిరి

కంభం విజయరామరెడ్డి, కంభం వెంకటసుబ్బారెడ్డి, చి తంరెడ్డి పీరారెడ్డి, మన్నె ఓబులరెడ్డి, తెలికాల వెంకట సుబ్బరాజు, ఎం. వి. నారాయణరెడ్డి, అల్లంపాటి చిన్నారెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, అపు వెంకటరామయ్య, ముటుకూరు వెంకటరెడ్డి, షేక్ మదార్, టి. నారాయణరెడ్డి, టి. వెంకటసుబ్బారెడ్డి, పి. చెంచురామయ్య, ముక్కు శంకరయ్య, లకిరు వెంకటనరసయ్య, కండ్లగుంట వెంకటసుబ్బారెడ్డి, ఎస్. ఆనందరావు ఆర్. అబ్దుల్ ఖాదర్.

### వెంకటాచలం

డాక్టర్ వేంకాటి బాలచిన్నయ్య, కాకు ఆదినూర్తి మద్రి వెంకటకృష్ణయ్య, ముద్దు నాగయ్య, ఎరిమల కృష్ణయ్య, కైతు ఏకాంబరం, మోపర్ల వరాత్నం, గనికి జ్ఞాని మన్నెం వెంకటేశ్వర్లు శ్రీ కోలయ్య

### రాపూరు

రావుల అంకయ్య, రాపూరి రత్నయ్య, పావనన్న రాజశేఖరరెడ్డి, మచ్చుల శ్రీరాములునాయుడు, వల్లూరు శేషారెడ్డి, బత్తిన పట్టాభిరామరెడ్డి, మరిరెడ్డి ఆది నారాయణరెడ్డి, వల్లపర్ల శంకరరెడ్డి, గ్రంధి కృష్ణయ్య, కొండూరు వెంకట సుబ్బరాజు.

### పొదలకూరు

కాకాని రమణారెడ్డి, తెంబరపు రాధాకృష్ణయ్య, చన్నారు గోపాలరెడ్డి, పారా బ్రహ్మయ్య, అమరవు మస్తానారెడ్డి, దొంతల రామయ్యనాయుడు, తలగిరి కృష్ణయ్య, వల్లాల కృష్ణారెడ్డి, కూరపాటి మునెయ్య, కొమ్మి లక్ష్మయ్యనాయుడు,

### వింజమూరు

తొన్నలగడ్డ రామానాయుడు, లక్ష్మిరెడ్డి, రామకోటారెడ్డి గొట్టిపాటి కొండనాయుడు, చిరిశాల వెంకట్రామయ్య, మూరి చిన్నకొండారెడ్డి, తొన్నంగడ్డ లక్ష్మయ్యనాయుడు.

### సూళ్ళూరుపేట

వేనాటి సుబ్బారెడ్డి, బడ్డెపూడి వేణుగోపాలరెడ్డి, గంగ రీ ప్ర స్వామినాయుడు వేనాటి రామచంద్రారెడ్డి, పిట్లను సమయ్యం కటారి మునుస్వామి కిలారు ప్రభాకరనాయుడు. ★

---

## అభినందన

ఇందుకూరుపేట పంచాయతీసమితి, ఈదూరుగ్రామ యువకుడు ఉత్సాహవంతుడు

### రాపూరు చంద్రారెడ్డిగారు

సర్పంచ్‌గా అత్యధిక మెజారిటీతో ఎన్నికైనందుకు నా హృదయపూర్వక అభినందనలు.

—రావి మోహన్ చౌదరి

---

# ప్రియా సీడ్స్

23-28ఎ, ఎ సి నగర్, నెల్లూరు-2

✱

నమ్మకమునకు నాణ్యతకు పేరెన్నికగన్న మా 'ప్రియా' విత్తనము లనే వాడి రైతుసోదరులందరూ లాభపడవలసిందిగా కోరుచున్నాము.

మాచే ఉత్పత్తి చేయబడిన BJ-104 BK-560 క్రొత్త వడ్ల రకములు ఆకర్షణీయమైన ప్యాకింగులతో సరసమైన ధరలకు లభించుచున్నవి. డీలర్లు, రైతులు తమకు కావలసిన విత్తనానికి పై అడ్రసు వారిని సంప్రదించండి: డీలర్లకు ఆకర్షణీయమైన కమీషన్ ఇవ్వబడును

---

# అభినందనలు

సోమరాజుపల్లె గ్రామపంచాయితి

జనరల్ స్థానమునకు

జరిగిన ఎన్నికలలో హరిజన అభ్యర్థి

## శ్రీ మగ్గం వెంకయ్యగారిని

గెలిపించి

సంచలనం సృష్టించిన శుభతరుణంలో
ఓటరు మహాశయులకు, గ్రామపెద్దలందరికి
హృదయపూర్వక అభినందనలు తెలియజేయుచున్నాను

ఇట్లు

ఏలూరు హరనాథరెడ్డి

మొత్తలు

## మహిళలకు మాత్రమే

అరగంటలో మిర్రర్ వర్క్, అరగంటలో జరీ, అరగంటలో చెమికీ, అరగంటలో కటింగ్, వాయిల్ కటింగ్, బాతిక్ ప్రింట్స్, అద్భుతమైన సరికొత్త డిజైనులలో ఎన్నో ప్రింట్స్ వారి రీతులు అభ్యసించుము.

**జూన్ 5, 6 తేదీలలో మాత్రమే**

క్లాసు స్థలం లేడీస్ క్లబ్ (జూబ్లీ హాస్పిటల్ ప్రక్కన)

క్లాసు సమయం ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు



## రెసిడెన్షియల్ స్కూలు

4, 5, 6, 7 తరగతులకు ప్రవేశము ప్రవేశ పరీక్షలు జూన్ 14, 15 తేదీలలో వుండును విశాలము. భోజనవసతి ఉండును. తరగతులలో బోధన, శిక్షణ కోడికొండ, కావలిగేనపల్లి పాఠశాలల పద్ధతుల సమ్మేళనమై యుండును. వైదిక శిక్షణ ఉండును. సీట్లు చాలతక్కువ. త్వరపడండి. అప్లికేషన్లు తీసుకొనుటకు ఆఖరు తేది జూన్ 7.

— వివరములకు —

శ్రీ దశరథరామనాయుడు

11/58 బాలాజీనగర్, నెల్లూరు 2.



## YUSUFF DRESSES

## యూసఫ్ డ్రెస్సెస్

19, జలగం వెంగళరావు బిల్డింగ్స్,

ట్రంక్ రోడ్ — నెల్లూరు.

ఫోన్ : 1886.

మావద్ద అన్నిరకములైన రెడీమేడ్ దుస్తులు. గౌన్లు, మాక్సీలు మినీ ఫ్రాక్స్, స్లైస్‌లాక్, బాబా సూట్స్, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరికొత్త రకములు, ఆధునాతన డిజైనులలో వివిధ వయస్సుల వారికి అందుబాటులో లభించును.

హోల్‌సేల్ ధరలకుకూడా మావద్ద లభించును.

కిడ్స్ లుంగీలు, హైలేడీ బ్రాసియర్స్ నాయుడు హోలు బ్రాసరీలు, ఫ్లెక్స్ ఆఫాయ్ బ్రాసరీలు మా ప్రత్యేకత.

దయచేసి ఒకసారి విచ్చేయ ప్రార్థన.



స్థాపితం : 9.8 ఫోన్ : 2589

## శ్రీ సర్వోదయ

## కాన్వెంటు మరియు హాస్టలు

(ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

బాలాజీనగర్, నెల్లూరు - 524 001

అడ్మిషన్లు ప్రారంభం : 14-5-81

స్కూలు ప్రారంభం : 4-6-81

L. K. G. మొదలు 5 వ తరగతి వరకు బాలబాలికలను చేర్చుకొనబడును.

ట్రైనింగ్‌పొందిన అనుభవజ్ఞులగు టీచర్లచే ప్రభుత్వ సిలబసు ప్రకారము ఇంగ్లీషు మీడియంలో బోధింపబడును.

పుష్టికరమైన ఆహారము, విశాలమైన భవనము కలిగిన హాస్టలు యేర్పాటు గలదు. సీట్లు కొద్దిగా యున్నవి. ప్రాస్పెక్టస్ రు 5/-

శ్రీమతి వి. రామరత్నం,

సెక్రటరి మరియు కరెస్పాండెంటు.


# శివారెడ్డి పద్యాలు

### సీట్లు రిజర్వేషన్లు

హరిజనులకు గిరిజనులకు
వరిపోయెను పున్నసీట్లు సగముకుపైగా
పరవాలా మన అంబయ
కరుణావిధి సర్వసమును కాపీలేరా।

ఆక్రమించినారు పోస్టులన్ని యూవత్తు
కొల్లగొట్టినారు కొలువులన్ని,
సమితిలేబాలు సర్పంచిలోవారు
తప్పగాదు దీన్ని తరచరాదు

పక్కిరుగని పిగమంటా
కట్టుబొమ్మ కాజకంట, కాదంటేనా
ముల్లేమిబర్రు! కపులకు
పక్కా యీ చర్చ ముఖ్యమంత్రి పరీక్ష।

### కోఆపరేటివ్ సమితి నామినేషన్లు

అందరు గిరిజనులే ఏ
ముందో చాలుమాటు మాట బయ్యే
దూహాతీకం
పందరి ఎక్కడబట్లా
పంచేమాతరము గాంధివారసులంతా।

కాంగ్రెసోరు తాము కలహించుకుంటుంటె
పెద్దపెద్దతలలు పేచిపెరిగె,
పంచాయితీ సమితి సామ్రాజ్యమ్ము
ఎక్కుతుంది గద్దె ఎర్రదండు।

మాపోరు ముఖ్యవర్గిండ్లు మావర్గపోరల్లు
పోటీజేసినట్లు మాటవిన్న,
పదవులంటె ఆశ ప్రతివారికుండేది
చేర సమితికొర్కె చెప్పలేం।

తమ్ము విన్నులెంతో కాంగ్రెసువారంతె
అందరొక్కసై ఎక్కి అందలమ్ము
వారగబెట్టెదేంది పూరొత్తు కాకుంటే
పదివాలకోగం రాజయోగం।

### కోటసమితి

కోటసమితికీవు పోటీజేస్తున్నట్లు
విన్నవల్లపరెడ్డి! విజయుడీవు
పంశయమ్ము లేదు, చాలిచాలనికొల్లక
అయితేకాని, తోకఅవసరమ్ము।

★

## జనవాణి

(3వ పేజీ తరువాయి)

క్వింటాళ్ళ క్రింద కొంటారు. తూము లెక్కన డబ్బు చెల్లించడంవల్ల రైతుకు షుట్టికి పదిరూపాయలదాకా నష్టం వస్తున్నది. రైతులకు తెలియకుండా జరిగిపోతున్న ఈ మోసాన్ని అరికట్టడం అధికారుల కర్తవ్యం.

హైదరాబాదు — ఎం. వి. రమణారెడ్డి

★

# పంచాంగం

### రోహిణికార్తె

జూన్ 7 తేదీ రాత్రి 3-14 గంటల వరకు రోహిణికార్తె యుండును, ఇది వృష్టిప్రదమైనది.

### వైవాహిక ముహూర్తం

జూన్ 6 తేదీ వైవాహిక ముహూర్తం

### మే తిథులు

30 శని ద్వాదశి రా. 1-12 గం. వ.
31 ఆది త్రయోదశి రా. 10-45 గం వ.

### జూన్ తిథులు

1 సోమ చతుర్దశి రా. 8-17 గం. వ.
2 మంగళ అమావాస్య సా. 5-48 గం.
3 బుధ జ్యేష్ఠశుద్ధ పాడ్యమి మ. 3-31 గం వ.
4 గురు విదియ మ 2-23 గం. వ.
5 శుక్ర తదియ మ. 11-33 గం. వ.

— విమ్మగడ్డ వెంకటేశ్వరరావు

★

# జిల్లావార్తలు

(2వ పేజీ తరువాయి)

హాటిన సహాయం అందజేశారు. వింజమూరు తాసిల్దారు శ్రీ రమణయ్య తదితరులు వెంటనే చింతలదేవికి పరుగులెత్తి, అగ్నిబాధితులను పరామర్శించి, కుటుంబానికి రు. 150 ల లెక్కన సహాయం అందజేశారు. అదిషనల్ ఎస్. పి. శ్రీ వాసుదేవరెడ్డి గాయపడిన వార్ని తక్షణమే హాస్పిటల్‌కు తరలింపచేశారు. శ్రీ ఓరుగంటి రాముడు, శ్రీ పుటమనేని మాలకొండయ్య, శ్రీ పాడేపలి అంకయ్య వగైరా పెద్దరైతులు ముప్పయి కుటుంబాలకు వంటపాత్రలు కొనిచ్చారు. ఇట్లా ప్రతిఒక్కరూ ఈ ఆపత్సమయంలో ఆదుకొన్నారు. పక్కనేవున్న హరిజనవాడ, వడ్డెపాళెం వాసులు అగ్నిబాధితులకు చేసిన సాయం మానవతకు నిదర్శనం.

ఈ అగ్నిప్రమాదంలో చింతలదేవి చింతలదీవిగా మారిపోయింది. ఏ పూటకాపూట గడుపుకొనే పేదసాదలకు, కష్టజీవులకు ఇది దారుణదెబ్బ. ప్రభుత్వం రు. 150 ల సహాయంతో చేతులు దులుపుకోకుండా, వారి పునరావాసానికి సహాయం అందచేయాలి.

### అనికేపల్లి అగ్నిప్రమాదం

అనికేపల్లిలో 24 తేదీ పెద్ద అగ్నిప్రమాదం. 63 పూరిళ్ళు బూడిదైపోయాయట. గడ్డివాములు, ధాన్యం, కరెన్సీ వగైరా కలిసి దాదాపు లక్ష 80 వేల దాకా నష్టం వుంటుందంటున్నారు.

ఈ అగ్నిప్రమాదానికి ఒక పదేళ్ల బాలుడు కారణమట. సరదాకోసం బీడి ముక్క పీనాడట; అది ఇన్ని కొంపలను కాల్చింది. వాడిప్పుడు పోలీసు స్టేషన్‌లో వున్నాడు.

### ఆత్మకూరు గజదొంగ

ఇటీవల వింజమూరు ఆత్మకూరు పరిసరప్రాంతాల్లో ఇళ్ళలో దొంగతనాలు చేసి, దోచుకోవడంలో సిద్ధహస్తులని పేరుపొందిన కడవటిల్లాకు చెందిన అంకిరెడ్డిపల్లె ఓబులురెడ్డి, బుచ్చిరెడ్డి, వసల యేసలింను 28 తేదీ ఆత్మకూరు డి. ఎస్. పి. శ్రీ పి. చెన్నకేశవులు అరెస్టుచేశారు. ఇత్త అరెస్టుకాదు; వాళ్ళ వద్ద 35 వేల రూపాయల ఖరీదుచేసే నగానట్రా కూడా దొరికాయట వాళ్ళు గజదొంగలట.

★


## అభినందనలు

గూడూరు తాలూకా చెన్నూరు పంచాయితీ సర్పంచ్‌గా

ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు

శ్రీ మదిర నవనాద శిద్దయ్యగారికి

మా హృదయపూర్వక అభినందనలు.

రాజా వెంకటకృష్ణయ్య.


రాజా సుబ్బారావు



పోట్లపూడి పంచాయితీ సర్పంచ్‌గా

అఖండ విజయం సాధించిన

యువతరం ప్రతినిధి



## శ్రీ చిల్లకూరు సుధీర్‌రెడ్డిగారికి

ఇవే మా

## హార్దికాభినందనలు

వీరి విజయానికి అహరహం కృషి చేసిన, సహకరించిన మిత్రులకు, అభిమానులకు, గెలిపించిన ఓటరు మహాశయులకు ఇవే మా

## కృతజ్ఞతాంజలులు

భవదీయుడు,

చిల్లకూరు మధుసూదనరెడ్డి

పోట్లపూడి



కోట, నాయుడుపేట, వెంకటగిరి, పంచాయితీసమితుల

ఓటరు మహాశయులకు

# ★ విజ్ఞప్తి ★



కోట పంచాయితీ సమితి అధ్యక్ష పదవికి

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు



నాయుడుపేట పంచాయితీసమితి అధ్యక్షపదవికి

శ్రీ మల్లెమాల వెంకటరాఘవరెడ్డిగారు ▶



వెంకటగిరి పంచాయితీ సమితి అధ్యక్ష పదవికి

◀ శ్రీ చిట్టేటి వెంకటయ్యగారు



నాయుడుపేట గ్రామపంచాయితీ సర్‌పంచ్ పదవికి

శ్రీ పెసల జయప్రకాష్‌గారు ▶



వెంకటగిరి గ్రామపంచాయితీ సర్‌పంచ్ పదవి

◀ శ్రీ పి. సత్యనారాయణశెట్టిగారు

## పోటీ చేస్తున్నారు.

పై అభ్యర్థులను గెలిపించమని ఓటరు మహాశయులకు

## విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు : నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, యం. యల్. ఏ.



నాయుడుపేట పంచాయతీసమితి

## ఓటరు మహాశయులకు

# విజ్ఞప్తి



నాయుడుపేట పంచాయితీసమితి అధ్యక్ష పదవికి నేను ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖామాత్యులు శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారి అభ్యర్థిగా నేను పోటీ చేయుచున్నాను. 9వ తేది జరుగనున్న ఎన్నికలలో మీ పవిత్రమైన ఓటు వేసి నన్ను గెలిపించవలసినదిగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు : **సి. సి. ఆర్. గోపాల్ రెడ్డి** బి. ఏ. (ఆనర్స్)

---

నాయుడుపేట పంచాయితీసమితి

## ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

---

మన నాయుడుపేట పంచాయితీసమితి కొత్తగా ఏర్పాటయినటువంటిది. అటువంటి మన సమితిని అభివృద్ధి పరుచుకొనవలయునంటే, అనుభవము, ఉత్సాహము కలిగిన యువకుడు మనకు ఎంతయిన అవసరము. మన గోపాలరెడ్డిగారు ఆరు సంవత్సరములు గూడూరు పంచాయితీసమితి అధ్యక్షులుగా ఆ సమితి ప్రాంతాభివృద్ధికి ఎంతో దోహదము చేసిన వ్యక్తి వారి హయాములో మన నాయుడుపేట కూడా వారి సమితి ప్రాంతములోనే యుండినది. వారు నాయుడుపేట ప్రాంత సమస్యలు క్షుణ్ణముగా తెలిసినవారు. వారి హయాములో నాయుడుపేట ప్రాంత యువకులకు ఎన్నో ఉద్యోగాలు ప్రసాదించి నాయుడుపేట ప్రాంత అభివృద్ధికి దోహదము చేయగలవారు. అటువంటి ఉత్సాహవంతులు, యువకులు, న్యాయశీలి, విద్యాధికులు అయిన మన గోపాలరెడ్డిగారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మన సమితి ప్రాంత అభివృద్ధికి దోహదముచేయవలయునని ఓటరు మహాశయులను ప్రార్థించుచున్నాము.

---

కె. రామచంద్రారెడ్డి
మేనకూరు

సి. దశరధరామయ్య
సర్పంచ్ వెంకన్నపల్లి

డి. మునుస్వామి
సర్పంచ్. పార్లపల్లి

ప్రతాప్ సుందరరామిరెడ్డి
సర్పంచ్. చెంబేడు

వి. వెంకురెడ్డి
మనమాల

యం. హరినాథరెడ్డి
సర్పంచ్, కురుగొండ

వై. లక్ష్మణయ్య
చిలవత్తూరు

పి. రామరాఘవరెడ్డి
కూచివాడ

వై. పిచ్చిరెడ్డి
సర్పంచ్, అన్నమేడు

పి. లక్ష్మీనరసారెడ్డి
సర్పంచ్, ఓజిలి

# ఆత్రేయ సినిమాలు వదిలేసి నాటకాల్లోకి వెళ్ళిపోతాడట!

ఆత్రేయను అనవమ్మేళ్ళు పూర్తయ్యాయంటే ఎవరికీ గాని, నమ్మశక్యం కాదు. చిలిపి తనం, చిరుగాలి తరగలు, మల్లెల తివాచీలు, మూగకళ్ల భాషలను మన్మథంగా మనసారంగా స్పందించే 'మనసున్న మనిషి' ఆత్రేయ. ఆయన వయస్సులో అరవయ్యేళ్ళు వచ్చాయేమోగాని, మనస్సు మాత్రం ఇంకా ఇరవయ్యే!

మొన్న 7 వ తేదీన ఎ. వి. ఎం. స్టూడియోలో ఆత్రేయ షష్టిపూర్తి - ఆయన పాటలాగానే - చాలా నిరాడంబరంగా జరిగింది. ఆరోజున టి. వి. ఆర్. ప్రొడక్షన్స్ 'ప్రేమదాని అల్లుడు' షూటింగ్ తర్వాత విశ్రాంతి వేళలో అక్కడే షష్టిపూర్తి సన్మానసభ ఏర్పాటుచేశారు. చిన్నసభ. కృష్ణ, సత్యనారాయణ, జయప్రద, ఎస్. వరలక్ష్మి తదితరులు ఆత్రేయను పూలమాలలతో సన్మానించారు. త్రిపురనేని మహారధి ఆత్రేయను అభినందిస్తూ ప్రసంగించారు.

ఈ చిన్నసభలో ఆత్రేయ ప్రసంగం ఒక సినిమా రచయిత ఆత్మవిమర్శలాగా వుంది. ఆత్రేయ సినిమాలోకంలో ప్రవేశించి ముప్పయ్యేళ్ళయింది. ఈ ముప్పయ్యేళ్ళ జీవితాన్ని ఒక్కసారి వెనుదిరిగి చూసుకుంటే, చేయవలసింది చేయలేకపోయాననే అసంతృప్తి మిగిలిపోయిందంటారు ఆత్రేయ. తానుచేసిన దానిలో చేసిందేమైనా వుంటే, అది నాటకానికి ద్వారా చేసేశానని; సినిమాల్లో కథ్యం ఉత్కృష్టమైన వేయికొంటూ గడుపుతున్నానని; ఈ వలయం నుంచి తప్పించుకుపోదామని ఎప్పటికప్పుడు అనుకొంటున్నా, పెరిగే అవసరాలు, తీరవలసిన బాధ్యతలు పోనివ్వటంలేదని అంటున్నారు.

మళ్ళీ నాటకరంగానికి వెళ్ళిపోవాలని వుందని ఆత్రేయ ... నాటకాల్లో గొప్ప

### సినిమా

మార్పులు తేవాలని... నాటకాల్లో గొప్ప మార్పు తేవలసిన అవసరం వుంది... ఈనాటి సినిమాలు మాటకి మాటపాటలు 'టాకీ'లనే అనిపిస్తున్నాయి. అంటే, సినిమాల్లో మాటలు ఎక్కువైపోతున్నాయి. నాటకాలకు సినిమాలకు తేడా లేకుండాపోతుంది - అన్నారు ఆత్రేయ.

తెలుగుసినిమాల్లో డైలాగ్స్‌లో గొప్ప మార్పు తెచ్చారని పేరు పొందిన ఆత్రేయే ఈ విమర్శ చేయడం గమనార్హం. ఏటా నిర్మాణమవుతున్న సంభాషణల విషయంలో తెలుగు సినిమాకు, నాటకానికి తేడా వుండటంలేదు. నాటకంలో సంభాషణల ప్రాధాన్యం చాలా వుండడం అనివార్యం. సంభాషణల ద్వారానే వాతావరణం కల్పించాలి; సంఘర్షణ చూపించాలి; కథ నడిపించాలి. నాటకానికి సంభాషణ ప్రాణం. కాని సినిమాకు కూడా సంభాషణే ప్రాణం అయిపోతుం దిప్పుడు. కెమెరాతో చెప్పగలిగినదాన్ని కూడా డైలాగ్‌తో చెప్పించడంవల్ల; కెమెరా అన్నది కేవలం అందమైన ప్రకృతి దృశ్యాలనో, లేక కరాటే ఫైటింగ్ వన్నె వేగాన్నో చిత్రించే యంత్రంగామాత్రమే మనవాళ్ళు అర్థం చేసుకోవడంవల్ల కథనంలో దానిప్రాధాన్యం లేకపోతూంది. అందువల్ల ఆత్రేయ అన్నట్లు మనచిత్రాలు 'టాకీ'లుగా తయారవుతున్నాయి.

అసలు మన సినిమాల్లో సంభాషణకు అర్థమే మారిపోయింది. కవిత్వం మాట్లాడే స్తుంది ప్రతిపాత్ర. నాటకాంశం - డ్రెమెటిక్ ఎలిమెంట్ - లేందే సంభాషణ రాణించదనే ఒక భ్రమ ప్రబలం ఏర్పడింది. మాటలు సహజంగాకాదు; అందంగా రాయడం ఈనాటి తెలుగు సినిమా రచయితల లక్ష్యం. ఈ పరిస్థితికి కొంతవరకు ఆత్రేయకూడా బాధ్యుడే. ★

# చావుబ్రతుకుల మధ్య ఊగిసలాడుతూంది ఒకనాటి మహానటి సావిత్రి!

ఒకనాటి మహానటి సావిత్రి దాదాపు సంవత్సరంపైగా చావు బ్రతుకుల మధ్య ఊగిసలాడుతూవుంది. మద్రాసు అన్నానగర్‌లో ఒక చిన్న డాబా గృహంలో, మంచానికి అంటుకుపోయి అస్థిపంజరంలా పడి వున్న సావిత్రిని చూస్తే, ఈమేనా ఒకనాడు ఆంధ్ర ప్రేక్షకుల నివాళులందుకున్న మహానటి - అనిపిస్తుంది.

సంవత్సరం క్రితం బెంగుళూరులోని ఒక హోటల్లో విపరీతంగాతాగి, ఆ తాగుడు మైకంలోనే పడిపోయి, కోమాలోకి పోయిందట. అప్పట్నుంచి ఆమె అదే స్థితిలోనేవుంది. డాక్టర్లు ఆశలేదన్నారు. ఐనా యింకా మృత్యువుతో పోరాటం కొనసాగిస్తూనేవుంది.

తాగుడు ఆమెను ఈ స్థితికి దిగజార్చింది. విపరీతమైన తాగుడుతో ఆమె ఒళ్లు గుల్లచేసుకొంది. జీవితంలో ఓటమిని తాగుడులో మరచిపోవడానికి ప్రయత్నించిందామె. పైగా ఆర్థికపరమైన చిక్కులు చీకాకులు అనేకం ఏర్పడ్డాయి. వాటికి తట్టుకోలేక మత్తులోకంలోకి వెళ్ళిపోయింది.

ఒకప్పుడు సినిమా రంగాన్ని శాసించిన తార సావిత్రి. ఆమెకోసం ఎందరో నిర్మాతలు పడిగాపులు కాచారు. ఆమె నటించిన చిత్రం శతదినోత్సవం చేసుకుంటుందనే నమ్మకం వుండేదాలోజుల్లో. నటిగా ఆమెకు ఆమే సాటి అన్నారు: అంతటి నటి ఇప్పటికి పుట్టలేదు; ఇక పుట్టబోదు అన్నారు. ఆమె పేరును వుపయోగించుకొని, ఆమె

### తారలందరికీ గుణపాఠం!

నటనా వైదుష్యాన్ని వినియోగించుకొని ఎందరో బాగుపడ్డారు; సినీరంగంలో స్థిరపడి ఇప్పుడు అగ్రశ్రేణి నిర్మాతలుగా చెలామణి అవుతున్నారు.

ఒక్కసారిగా తారాపథంనుండి రాలి పడిపోయిందామె. ఈ చిత్ర రంగంలో తారలు వెలిగిపోతున్నాళ్ళు వెలుగుతాయి. తర్వాత ఉన్నట్టుండి ఆరిపోతాయి. ఎప్పుడు ఎందుకు వెలుగుతాయో; ఎప్పుడు ఎందుకు ఎట్లా ఆరిపోతాయో

—కొరకు 15 వ పేజీలో

# ఏమిటీ బిరుదుదురద

ఈమధ్య బద్ధకిశ్చై ఒక తెలుగు సినిమాకు వెళ్ళాను. మందుచెండలో ఎయిర్ కండిషన్డ్ థియేటర్‌లో కూచోవాలనే కుతూహలంతో వెళ్ళాను. ఆ సినిమాకు హీరో కృష్ణ. టైటిల్స్‌లో 'విప్లవనటుడు కృష్ణ' అని వేశారు, సినిమా చూస్తున్నంతసేపూ.

> విప్లవ నటుడట-
> నటసామ్రాట్టట-
> విశ్వవిఖ్యాత
> నటసార్వభౌముడట!

అంత చెత్త సినిమా చూడాల్సివచ్చినందుకు కాదుగాని, అతనికా బిరుదు వేసినందుకు ఒళ్ళు మండిపోయింది. సరిగ్గా సంభాషణ లైనా చెప్పలేని నటుడికి 'విప్లవనటుడు' బిరుదా! అసలు కృష్ణను నటుడుగా భరించవలసి రావడమే తెలుగు ప్రేక్షకుల దురదృష్టం. నటుడికి కావలసిన కనీస లక్షణాలేవీ అతనిలేవు. ముఖంలో ఏ భావమూ పలకదు; సంభాషణ పరమ వికారంగా, సాగదీసి పలుకుతాడు. అటువంటి నటుడ్ని చచ్చునటుడనాల్నా, విప్లవ నటుడనాల్నా!

ఈ బిరుదు జాడ్యం మనకు తమిళ రంగంనుంచి దిగుమతి అయింది. తమిళంలో నడిగర్ తిలకం, నటికోమణులు చాలాకాలంగా చెలామణి అవుతున్నారు.

—కొరకు 15వ పేజీలో


# రైతులకేమో ఎక్కువ లాభం మీకూ, నాకూ మరింతలాభం

మన రాష్ట్రంలో జీవనదులున్నాయి. సిరులుపండే భూములున్నాయి. కష్టించి పనిచేసే రైతుబిడ్డలున్నారు. వీటన్నిటిని సమన్వయపరచి ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తోంది.

ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధిని చేపట్టడం ద్వారా వ్యవసాయం ఆధునికం చేయబడుతోంది. నాగార్జునసాగర్ కుడికాల్వ, నాగార్జునసాగర్ ఎడమకాల్వ, శ్రీరాంసాగర్, తుంగభద్ర సముదాయం- ఈ నాలుగు ఆయకట్టు ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నారు.

★ వంతులవారీగా నీటిని సరఫరాచేసే వరబంధి విధానం రైతుల ఆదరణ పొందుతోంది.

★ పొలాలకు కాల్వల ఏర్పాటు

★ క్రమబద్ధంగా భూమిని అభివృద్ధి పర్చడం

★ రైతులకు పరపతి సౌకర్యాల కల్పన

★ సమగ్ర వ్యవసాయ విస్తరణ కార్యక్రమం

పథకాల అమలు జరిపేందుకు 1981-82 సం లో రూ. 897 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఈనాడు అధికంగా ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటలు పండిస్తున్నారు.

## రైతుల ఆనందం : మనకూ ఆనందమే

డైరెక్టరు, సమాచార, పౌర సంబంధ శాఖ హైదరాబాదు. Lr. No. 19160/Advt /C1-3/81 Dated 20-5-1981



గూడూరు పంచాయతీ సమితి
ఓటరు మహాశయులకు

# విజ్ఞప్తి



గూడూరు పంచాయతీ సమితి అధ్యక్ష పదవికి

## శ్రీ ఎల్లశిరి శ్రీనివాసులురెడ్డి

(చెన్నూరు) గారు పోటీ చేస్తున్నారు. శక్తిసామర్థ్యాలు కలిగిన యువకార్యకర్త. కష్టపడి పనిచేయగలిగిన వ్యక్తి. గూడూరు పంచాయితీ సమిత అధ్యక్ష పదవికి శ్రీ ఎల్లశిరి శ్రీనివాసులురెడ్డిగారిని గెలిపించ ప్రార్థన.

ఎన్నిక తేది 9-6-81

5.6-1981 తేది సాయంత్రం 7 గంటలకు చెన్నూరులో జరుగు బహిరంగ సభకు ఓటరు మహాశయులు విచ్చేయ ప్రార్థన

ఇట్లు
నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి
M. L. A.

నాయుడుపేట గ్రామపంచాయతీ ఓటరు మహాశయులకు

# విన్నపము



నాయుడుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి, యువకుడు, కార్యోత్సాహి, సేవాతత్పరుడు, హిందూ, ముస్లిం, క్రైస్తవ హరిజన, గిరిజన, కార్మిక కర్షక శ్రేయస్సుకు పట్టుదలతో కృషిచేసేవాడు 12 సంవత్సరాలుగా శాపగ్రస్తంగా పడివున్న పంచాయితీకి కొత్తరూపాన్ని చేకూర్చగల సమర్థుడు

## శ్రీ చదలవాడ కృష్ణమూర్తిని

వారి సహచర అభ్యర్థులను గెలిపించి నాయుడుపేట పంచాయితీ సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాము.



31-5-81 తేది ఆదివారం సాయంత్రం 7 గంటలకు నాయుడుపేటలో బహిరంగసభ జరుగును, అందరూ పాల్గొన ప్రార్థన.

పిచ్చుక గుర్తుపై
మీ ఓటు ముద్ర వేయ ప్రార్థన

ఇట్లు
వేమారెడ్డి రామచంద్రారెడ్డి
జిల్లా ఇందిరా కాంగ్రెసు అధ్యక్షులు.
పసల పెంచలయ్య
షేక్ గౌస్ మొహిద్దీన్
పార్లమెంటు సభ్యులు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)